---

తోటలో నారాజు తొంగిచూసెను నాడు

నీటిలో ఆ రాజు నీడ నవ్వెను నేడు ||తోటలో ||

నవ్వులా అవి కావు

నవ్వులా అవికావు నవపారిజాతాలు ||2||

రవ్వంత సడిలేని రసరమ్యగీతాలు ||2||

ఆ రాజు ఈ రోజు అరుదెంచునా ||2||

అపరంజి కలలన్నీ చిగురించునా ..

తోటలో నా రాజు తొంగి చూసెను నాడు

నీటిలో ఆ రాజు నీడ నవ్వెను నేడు

చాటుగా పొదరింటి మాటుగా ఉన్నాను

పాటలా ధరరాగ భావనలు కన్నాను

||చాటుగా..................కన్నాను ||

ఎలనాగ నయనాల కమలాలలో దాగి

ఎదలోన కదలే తుమ్మెద పాట విన్నాను

ఆ పాట నాలో తియ్యగ మ్రోగానీ ||2||

అనురాగ మధుధారయై సాగనీ

తోటలో నా రాజు తొంగి చూసెను నాడు

నీటిలో ఆ రాజు నీడ నవ్వెను నేడు

www.telugulyrics.org